ఓర్వలేకే చిల్లర రాజకీయాలు !

బోడుప్పల్‌: తన రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక కొంత మంది చిల్లర రాజకీయాలు చేస్తున్నారని బీఆర్‌ఎస్‌ పార్టీ 15వ డివిజన్‌ ఇన్‌చార్జి సిగురు రేణుకారవికుమార్‌ ఆరోపించారు. బోడుప్పల్‌లో ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ పార్టీ వాళ్ల కొంతమంది ప్రత్యక్షంగా ఎదుర్కోలేకే మానసికంగా కుంగదీసేందుకు తాము ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చించివేయడం, తొలగించడం చేస్తున్నారన్నారు. ప్రజల హృదయాల్లో తమపై ఉన్న ప్రేమను ఏమాత్రం తొలగించలేరని, ప్రజలకు అన్ని వేళల అందుబాటులో ఉంటూ.. మా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

లక్ష్మీగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు



అల్వాల్‌: కానాజీగూడలోని మరకత శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో గురువారం గణపతి మహోదరుడి రూపంలో దర్శనమిచ్చారు. ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్‌ మోత్కూరు సత్యనారాయణశాస్త్రి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, లక్ష్మీగణపతి, నరసింహ హోమాలు నిర్వహించారు.

రూ.10 లక్షలతో అభివృద్ధి పనులు

జవహర్‌నగర్‌: జవహర్‌నగర్‌ కార్పొరేషన్‌ 19వ డివిజన్‌లో మేక లలితాయాదవ్‌ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీనగర్‌లో మున్సిపల్‌ సాధారణ నిధులు రూ. 10 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులను గురువారం మేయర్‌ శాంతి కోటేష్‌గౌడ్‌ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్‌ శాంతి మాట్లాడుతూ... జవహర్‌నగర్‌ కార్పొరేషన్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. కోటేష్‌గౌడ్‌, వినోద్‌, రాజుగౌడ్‌, అరుణ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్‌ సునీతాయాదవ్‌



చర్లపల్లి చెరువు వద్ద నిమజ్జనానికి తరలివచ్చిన భక్తులు



హెచ్‌బీకాలనీలో దేవరకొండ శ్రీనివాసరావు తదితరులు

భక్తి శ్రద్ధలతో గణపయ్యకు పూజలు

ఉప్పల్‌, మల్కాజిగిరి జోన్‌ పరిధిలో వినాయక మండపాల వద్ద గణనాథులు నిత్యం పూజలందుకుంటున్నారు. గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో గణపయ్యకు పూజలు నిర్వహించి మండపాల వద్ద పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. కొన్నిచోట్ల గణనాథులను ఆటపాటలు, నృత్యాలతో గంగమ్మ ఒడికి చేరుస్తున్నారు.

– ఉప్పల్‌, మల్కాజిగిరి జోన్‌ బృందం



నెహ్రూనగర్‌లో కార్పొరేటర్‌ పన్నాల దేవేందర్‌రెడ్డి



పీర్జాదిగూడలో డిప్యూటీ మేయర్‌ కుర్ర శివకుమార్‌గౌడ్‌



సాయి బృందావన్‌ కాలనీలో కార్పొరేటర్‌ సబితాఅనిల్‌కిషోర్‌



కేఎల్‌రెడ్డినగర్‌లో ఉప్పల్‌ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



సాయినగర్‌ మహాలక్ష్మి రాయల్‌ ఎన్‌ఫీల్డ్‌ సర్వీస్‌ సెంటర్‌లో..



పీర్జాదిగూడ 25వ డివిజన్‌లో కార్పొరేటర్‌ దొంతిరి హరిశంకర్‌రెడ్డి



ప్రత్యేక పూజల్లో ఏకదంత ఫ్రెండ్స్‌ యూత్‌ సభ్యులు

6000 మట్టి ప్రమిదలతో వినాయకుడు

ఉప్పల్‌: ఉప్పల్‌ డీఎస్‌ఎల్‌ వర్చుమాల్‌లో ఏకో ఫ్రెండ్లీ వినాయకుడిని దాదాపు 6000ల మట్టి ప్రమిదలతో ప్రతిష్ఠించారు. కొబ్బరి పీచుతో తయారు చేసిన వినాయకుడు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది. సంస్కృతి సాంప్రదాయలను కాపాడుకోవడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించేలా గణనాథుడిని ఏర్పాటు చేశామన్నారు.



ఉప్పల్‌ డీఎస్‌ఎల్‌మాల్‌లోని గణనాథుడు

డ్రైనేజీ సమస్యలు పరిష్కరించండి



జలమండలి ఎండీతో మాట్లాడుతున్న పరమేశ్వర్‌రెడ్డి

రామంతాపూర్‌ : భగాయత్‌ బస్తీ, కాలనీల్లో డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని గురువారం ఉప్పల్‌ నియోజకవర్గం కాంగ్రెస్‌ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌ రెడ్డి జల మండలి మేనేజింగ్‌ డైరెక్టర్‌ అశోక్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. రామంతాపూర్‌ రామ్‌రెడ్డినగర్‌ నుంచి ఉప్పల్‌ నల్లచెరువు వరకు ఉన్న ట్రంక్‌లైన్‌ను సూపర్‌ సక్కర్‌తో శుభ్రం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన జలమండలి ఎండీ త్వరలోనే పనులు చేపట్టనున్నట్లు హామీ ఇచ్చారు. మేడ్చల్‌ కాంగ్రెస్‌ పార్టీ ఇన్‌చార్జి వజ్రేష్‌యాదవ్‌, కాప్రా కార్పొరేటర్‌ శిరోమణి, రామంతాపూర్‌ డివిజన్‌ అధ్యక్షుడు మహ్మద్‌ రఫీక్‌, సీనియర్‌ కాంగ్రెస్‌ నాయకులు గిరిబాబు, శ్రీకాంత్‌ యాదవ్‌ బాలకృష్ణనగర్‌ వాసులు నాగ మల్లయ్య, వేణుగోపాల్‌, ఖాసీం, సైదయ్యయాదవ్‌ తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



అంబులెన్స్‌ సర్వీస్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్లు

గౌతంనగర్‌: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అరుంధతి ఆస్పత్రి వరకు ప్రవేశపెట్టిన ఉచిత అంబులెన్స్‌ సర్వీస్‌, ఉచిత వైద్య సేవలను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్లు మేకల సునీతారాముయాదవ్‌, కొత్తపల్లి మీనాఉపేందర్‌రెడ్డి అన్నారు. గురువారం గౌతంనగర్‌లో కార్పొరేటర్‌ మేకల సునీతారాముయాదవ్‌ పార్టీ కార్యాలయంలో మల్కాజిగిరి నుంచి అరుంధతి ఆస్పత్రికి అంబులెన్స్‌ను ప్రారంభించి అంబులెన్స్‌ సర్వీస్‌ వివరాలను ప్రారంభించారు. నాయకులు మేకల రాముయాదవ్‌, జీకే.హనుమంతరావు, భాగ్యనందరావు, ఉపేందర్‌రెడ్డి, జనార్ధన్‌, సిద్దిరాములు, శ్రీరాములుయాదవ్‌ పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయొద్దు



కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్‌ శ్రవణ్‌

మల్కాజిగిరి: పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యతగా గుర్తించి బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయొద్దని మల్కాజిగిరి డివిజన్‌ కార్పొరేటర్‌ శ్రవణ్‌ సూచించారు. గురువారం ఓల్డ్‌ మల్కాజిగిరిలో పర్యటన సందర్భంగా స్థానికులు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. స్థల యజమానిని పిలిపించి చెత్త తీయించామన్నారు. గతంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఉండేవని నూతన జంక్షన్‌ చేయడం వల్ల నీటి ప్రెజర్‌ పెరిగిందన్నారు. చాలాచోట్ల రోడ్లు దెబ్బతిన్నాయని వాటి స్థానంలో సీసీరోడ్ల నిర్మాణం చేపడతామన్నారు.


లయోలాలో క్లై మోడలింగ్‌ ఫెస్ట్‌



ప్రదర్శించిన నమూనాలతో విద్యార్థులు

అల్వాల్‌: అల్వాల్‌ లయోలా అకాడమీలో గురువారం మల్టీమీడియా అండ్‌ యానిమేషన్‌ విభాగం ఆధ్వర్యంలో క్లై మోడలింగ్‌ ఫెస్ట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫాదర్‌ డాక్టర్‌ ఫ్రాన్సిస్‌ జక్సియర్‌, వైస్‌ ప్రిన్సిపాల్‌ రేవ్‌ఫ్రాన్‌ ఆంటోనీ ప్రభు, కళా విభాగ డీన్‌ స్వరలిపి నంది తదితరులు హాజరై ప్రారంభించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన అవలోక్‌ శిల్పకళ, చిత్రకళ డిజిటల్‌ ఆర్ట్‌ ప్రదర్శన ఆకట్టుకుంది. లయోలా అకాడమీ డిగ్రీ, పీజీ విద్యార్థులు రూపొందించిన మట్టివిగ్రహాలు, డిజిటల్‌ చిత్రాలను ప్రదర్శించారు. శాస్త్ర విభాగ డీన్‌ డాక్టర్‌ తిరుపతి, జెఫ్రెర్మ్‌ సెక్వైరా, జనార్ధన్‌నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ నిరసన



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నేతలు

మల్కాజిగిరి: రాహుల్‌గాంధీ భారతదేశం, సిక్కు మతస్తులపైన చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మల్కాజిగిరి చౌరస్తాలో గురువారం ఆయన దిష్టిబొమ్మను బీజేపీ నేతలు దహనం చేశారు. జిల్లా కన్వీనర్‌ మల్లారెడ్డి మాట్లాడుతూ.. రాహుల్‌ గాంధీ స్థాయి దిగజారి మాట్లాడడం తగదన్నారు. దేశభక్తి గల కుటుంబంగా చెప్పుకునే రాహుల్‌గాంధీ దేశం మీద, సిక్కుల మీద వ్యాఖ్యలు చేయడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. నియోజకవర్గ కన్వీనర్‌ డీఎస్‌ వెంకటేష్‌, కార్పొరేటర్‌ శ్రవణ్‌, నాగరాజు, శ్రీనివాస్‌, రాంబాబు, రామక్రిష్ణ, స్వర్ణలత, మంజుల పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళి



మౌలాలి : ప్రముఖ రాజకీయవేత్త, వామ పక్ష యోధుడు, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతిపై సీపీఐ(ఎం) మౌలాలి డివిజన్‌ కార్యదర్శి మంగ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మౌలాలి డివిజన్‌లోని ఆర్టీసీకాలనీలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిల్లి నర్సుల కాలనీవాసులు లక్ష్మి, పుష్ప, షైన్‌, లలిత, పద్మ, నర్సమ్మ, మల్లేష్‌, వెంకటయ్య, యాదగిరి, సురేందర్‌, చందర్‌, రేణుక, శోభ తదితరులు పాల్గొన్నారు.

ముంపు సమస్య పరిష్కారానికి సహకరించండి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



ఆర్పీఎఫ్‌ కమాండెంట్‌తో సమావేశమైన ఎమ్మెల్యే

మల్కాజిగిరి: బండ చెరువు దిగువ ప్రాంతంలోని కాలనీల్లో ముంపు సమస్య పరిష్కారానికి సహకరించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే ఆర్పీఎఫ్‌ కమాండెంట్‌ రాంజిలాల్‌ తోమర్‌ను కోరారు. గురువారం ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్పీఎఫ్‌ దిగువ ప్రాంతాలైన షిరిడీనగర్‌, కల్యాణ్‌నగర్‌ ప్రాంతాల్లోకి ఆర్పీఎఫ్‌ ప్రాంతం నుంచి వర్షపు నీరు వస్తుండటంతో ముంపునకు గురవుతున్నాయని ఆయనకు వివరించారు. సమస్య పరిష్కారానికి సహకరించాలని ఆర్పీఎఫ్‌, జీహెచ్‌ఎంసీ అధికారులతో సంయుక్త పరిశీలన చేయడానికి సమయం కేటాయించాలని కోరడంతో సానుకూలంగా స్పందించారు. ఈఈ లక్ష్మణ్‌, డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్‌, వీఐ రజనీకాంత్‌ పాల్గొన్నారు.

స్టిచ్చింగ్‌ యూనిట్‌ ఏర్పాటుకు కృషి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సొసైటీ ప్రతినిధులు

మల్కాజిగిరి: సర్దార్‌ పటేల్‌నగర్‌లోని మహిళాభవన్‌లో మహిళలకు ఉపాధికోసం స్టిచ్చింగ్‌ యూనిట్‌ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మహిళా సొసైటీ ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆ ప్రాంతంలో పేద, మధ్యతరగతి వారే నివసిస్తున్నారని, మహిళల కోసం కుట్టు శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. తన సొంత నిధులతో శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయడమే కాకుండా తమ విద్యా సంస్థల్లో విద్యార్థుల యూనిఫామ్స్‌ కుట్టడానికి కూడా అవకాశం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు. మాజీ కార్పొరేటర్‌ జగదీష్‌గౌడ్‌, తుపాకుల జనార్దన్‌, సొసైటీ ప్రతినిధులు ప్రేమలత, లలిత, శారద పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం



సభ్యత్వ నమోదులో పాల్గొన్న కార్పొరేటర్‌ సునీతాశేఖర్‌యాదవ్‌

మౌలాలి : బీజేపీ రాష్ట్ర, జిల్లా ఆదేశాల మేరకు గురువారం మౌలాలి డివిజన్‌లోని స్థానిక కార్పొరేటర్‌ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్‌ సునీతాశేఖర్‌యాదవ్‌, వాసుదేవ్‌రావులు కలిసి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. 1987లో సభ్యత్వ నమోదు ప్రారంభం నుంచి వారి అనుభవాలను నేటి యువతకు తెలియజేశారు. నేటి సాంకేతిక పరిజ్ఞానంతో సభ్యత్వ నమోదు చేయడం సులభమని సభ్యత్వ నమోదులో బీజేపీ కార్యకర్తలు విజయం సాధిస్తారని పేర్కొన్నారు. అనంతరం స్థానిక కార్పొరేటర్‌ మాట్లాడుతూ.. సభ్యత్వ నమోదులో తన వంతు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌ అధ్యక్షులు సాయిబాబు, జగదీష్‌యాదవ్‌, మురళీకృష్ణ, ఫణీంధర్‌రావు, శివగౌడ్‌, రామకృష్ణ, మోహన్‌రావు, వెంకటేష్‌, రాధాబాయి, పోశెట్టి, సాయిబాబా, గణేష్‌, జగదీష్‌, యాదగిరి తదితరులున్నారు.



పార్టీ సభ్యత్వం తీసుకుంటున్న ముత్యంరెడ్డి

కేంద్ర మాజీమంత్రి చేతుల మీదుగా..

మల్లాపూర్‌: కేంద్ర మాజీ మంత్రి రాజీవ్‌ చంద్రశేఖర్‌, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ చేతుల మీదుగా గురువారం మల్లాపూర్‌ డివిజన్‌ ప్రధాన కార్యదర్శి ముత్యంరెడ్డి సభ్యత్వాన్ని తీసుకున్నారు. అనంతరం ముత్యంరెడ్డి మాట్లాడుతూ.. పార్టీ సభ్యత్వాలను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. డివిజన్‌లో పెద్దఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడతామని స్పష్టం చేశారు.

ఆదర్శ దంపతులకు పురస్కారాల ప్రదానం



సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పాల్గొన్న వక్తలు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సర్వేజనా సుఖినోభవంతు సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఆదర్శ దంపతులకు పురస్కారాల ప్రదాన మహోత్సవం జరిగింది. ముఖ్య అతిథులుగా జస్టిస్‌ డాక్టర్‌ జి.చంద్రయ్య పాల్గొని మాట్లాడుతూ సూర్య సుధాలయన్‌ డాక్టర్‌ సూర్యనారాయణ మాస్టర్‌లకు 40 ఏళ్ల వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కులాంతర మతాంతర వివాహం చేసుకున్న దంపతులు ఒకరిని ఒకరు అర్థం చేసుకొని దాంపత్యాన్ని సుఖ సంతోషాలతో కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో సభాధ్యక్షులుగా జాతీయ వినియోగదారుల మండలి కేంద్ర ప్రభుత్వ సంస్థ అధ్యక్షుడు మందడి కృష్ణారెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్‌ మెజిస్ట్రేట్‌ అదనపు కలెక్టర్‌ ఈ.వెంకటాచారి, కంటోన్మెంట్‌ కాంటెస్ట్‌ ఎమ్మెల్యే, గద్దర్‌ రివార్డ్‌ కమిటీస్‌ మెంబర్‌ జి.వెన్నెలమ్మ, లయన్‌ ఉమాశంకర్‌రెడ్డి, లయన్‌ డాక్టర్‌ భారతీ, సూర్యవంశీ, ఈ.సూర్యతేజ తదితరులు పాల్గొన్నారు.

వరి పంటను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

ఘట్‌కేసర్‌: ఎదులాబాద్‌లోని వరి పంటను ప్రముఖ వ్యవసాయ కీటక శాస్త్ర విభాగం శాస్త్రవేత్తలు ఏపీ పద్మకుమారి, వై.శ్రీధర్‌ ఇతర అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. వరి పంటలో రెక్కల పురుగులు కనిపించడంతో నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. పురుగులను సేకరించి తమ ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహించి నివారణ కోసం కొత్త పద్ధతులు కనుగొంటామన్నారు. రెక్కల పురుగుల నివారణకు ఎకరాకు 10 కిలోల కార్బోఫ్యూరడాన్‌ గుళికలు చల్లాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తల సహాయకులు శ్రీనివాస్‌, తిరుత్కార్‌, మండల వ్యవసాయ అధికారి బాసిత్‌, సహాయ అధికారి జగదీశ్‌, అన్నదాతలు మంకయ్య, శ్రీనివాస్‌, రైతులు పాల్గొన్నారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం



ప్రారంభోత్సవంలో పాల్గొన మేయర్‌ అజయ్‌యాదవ్‌

బోడుప్పల్‌: ప్రతి ఒక్కరం ఆరోగ్యవంతమైన జీవితం కోసం కృషి చేద్దామని బోడుప్పల్‌ మేయర్‌ తోటకూర అజయ్‌యాదవ్‌ అన్నారు. బోడుప్పల్‌ నగర పాలక సంస్థ పరిధిలోని చెంగిచర్లలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుష్మాన్‌ ఆరోగ్య మందిర్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ ప్రభుత్వం అభివృద్ధితో పాటు పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యం కోసం ఆరోగ్యకేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ ఆరోగ్య కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం బోడుప్పల్‌ దేవేందర్‌నగర్‌కి చెందిన అరుణ్‌కుమార్‌ రెండు కాళ్లు చచ్చుపడి నడవలేని స్థితిలో ఉండగా.. తన వంతు సాయంగా వీల్‌ చైర్‌ను అందజేశారు. కమిషనర్‌ రామలింగం, డిప్యూటీ మేయర్‌ కొత్త స్రవంతికిశోర్‌గౌడ్‌, కార్పొరేటర్లు బింగి జంగయ్యయాదవ్‌, కొత్త చందర్‌గౌడ్‌, సింగిరెడ్డి పద్మారెడ్డి, సుమన్‌నాయక్‌, కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం



జలమండలి ఎండీ అశోక్‌రెడ్డితో పరమేశ్వర్‌రెడ్డి, వజ్రేష్‌యాదవ్‌

ఉప్పల్‌: ఉప్పల్‌ నియోజకవర్గంలో మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ.. గురువారం ఉప్పల్‌ నియోజకవర్గ కాంగ్రెస్‌ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌ రెడ్డి జలమండలి ఎండీ అశోక్‌రెడ్డిని కలిసి సమస్యలను వివరించారు. రామంతాపూర్‌ భగాయత్‌ కాలనీల్లో ఆధునిక డ్రేనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, కాప్రా సర్కిల్‌ పరిధిలోని పలు కాలనీల్లో జవహార్‌నగర్‌ నుంచి వచ్చే మురుగు చేరడం వల్ల నిత్య మురుగు సమస్య వస్తుందని వివరించారు. రామంతాపూర్‌ రామిరెడ్డినగర్‌ నుంచి ఉప్పల్‌ నల్లచెరువు వరకు ఉన్న ట్రంక్‌లైన్‌ను సూపర్‌ సక్కర్‌తో శుభ్రం చేయించాలని ఎండీ కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎండీ సంబంధిత అధికారులను వెంటనే అప్రమత్తం చేసి దీనికి సంబంధించిన ప్రతి పాదనలను సిద్ధం చేయాలని ఆదేశించారు. మేడ్చల్‌ మల్కాజిగిరి నియవజకవర్గ ఇన్‌చార్జి వజ్రేష్‌యాదవ్‌, కార్పొరేటర్‌ స్వర్ణరాజ్‌ శివమణి, రామంతాపూర్‌ డివిజన అధ్యక్షులు రఫీక్‌, కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకులు గిరిబాబు, శ్రీకాంత్‌యాదవ్‌ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణరంగానికి భారతి సిమెంట్‌ మెరుగైనది

బోడుప్పల్‌: నిర్మాణ రంగంలో ఇతర సిమెంట్‌లతో పోలిస్తే భారతి సిమెంట్‌ మెరుగైనదని భారతి సిమెంట్‌ టెక్నికల్‌ ఇంజినీర్‌ సాత్విక్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్‌లో బుధవారం శ్రీసాయి తిరుమల స్టీల్‌ స్పాట్‌ డీలర్‌ షాప్‌లో భారతి సిమెంట్‌ 5 స్టార్‌గ్రేడ్‌ తెలంగాణను విడుదల చేసి తాపీ మేస్త్రిలకు బీమా బాండ్లను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సిమెంట్‌ రంగంలో తిరుగులేని శక్తిగా భారతి సిమెంట్‌ ఎదుగుతుందన్నారు. మార్కెట్‌లో లభించే ఇతర సిమెంట్లతో పోలిస్తే భారతి అల్ట్రాఫస్ట్‌తో నిర్మాణ ప్రక్రియ వేగంగా పూర్తవుతుందన్నారు. ముఖ్యంగా స్లాబ్స్‌, పిల్లర్లు, బ్రిడ్జిలు, రహదారులకు సరైన ఎంపిక అన్నారు. వినియోగదారులకు ఉచిత సాంకేతికసాయం అందజేస్తామని, స్లాబ్‌ కాంక్రీట్‌ సమయంలో ఇంజనీర్లు స్థలం వద్దకు వచ్చి సూచనలు, సలహాలతో పాటు సహాయపడతారన్నారు. 55 మంది తాపీ మేస్త్రిలకు రూ.లక్ష బీమా బాండ్లను ఆయన చేతుల మీదగా అందజేశారు.



తాపీ మేస్త్రిలకు బీమా బాండ్లను అందజేస్తున్న సాత్విక్‌రెడ్డి